## జిల్లా ఓటర్లు 6,87,952

జగిత్యాల, అక్టోబర్ 4: జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఓటర్లు 6,87,952గా ఎన్నికల సంఘం నిర్ణయించింది. కోరుట్ల నియోజకవర్గంలో పురుషులు 1,13,030, మహిళలు 1,23,692, థర్డ్ జెండర్ 4, సర్వీస్ ఓటర్లు 47 ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గంలో పురుషులు 1,09,300, మహిళలు 1,17,315, థర్డ్ జెండర్ 20, సర్వీస్ ఓటర్లు 43గా నిర్ధారించారు. ధర్మపురి నియోజకవర్గంలో మహిళలు, 1,09,963, పురుషులు 1,14,622, థర్డ్ జెండర్ 6, సర్వీస్ ఓటర్లు 131 ఉన్నాయి. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 3,32,293 పురుషులు, 3,55,629 మంది మహిళల ఓటర్లున్నారు. పురుషులకంటే 23,336 మంది మహిళలు అధికంగా ఉన్నారు. జిల్లాలో థర్డ్ జెండర్ 30, సర్వీస్ ఓటర్లు 221మంది ఉన్నారు.

## కోరుట్ల వంద పడకల దవాఖాన పరిశీలన

### 6న మంత్రి హరీశ్‌రావు పర్యటన



వంద పడుకల దవాఖానను పరిశీలిస్తున్న వైద్యాధికారులు

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను బుధవారం జిల్లా వైద్యాధికారులు పరిశీలించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కోరుట్ల పర్యటన నేపథ్యంలో వంద పడకల దవాఖానలో భవన నిర్మాణ పనులను అధికారులు పర్యవేక్షించారు. ఈనెల 6న కోరుట్ల పట్టణంలోని వంద పడకల దవాఖానను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్, జిల్లా ఆర్‌ఎంవో రామకృష్ణ, జిల్లా సూపరింటెండెంట్ సుదీక్షణ హాస్పిటల్‌లో జరుగుతున్న పనులపై గుత్తేదారుకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఇక్కడ దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి, దవాఖాన వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై కళాశాల నిర్వాహకులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత, పోలింగ్ బూత్‌లో అనుసరించే పద్ధతులు తెలియజేస్తూ ఫొటో ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ హరిప్రియ, అంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ సకినాల రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5: డబ్బా గ్రామానికి చెందిన రాసూరి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు బుధవారం సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్‌ను పలువురు ప్రజాప్రతినిదులు, స్థానిక నాయకులు అభినందించారు. ఇక్కడ పలువురున్నారు.

## పామాయిల్ పరిశ్రమ సందర్శన

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 4: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, ఆత్మకూర్, కోనరావుపేట, చౌలమద్ది, రాజేశ్వర్‌రావుపేట గ్రామాల నుంచి 36 మంది రైతులు అశ్వారావుపేటలోని పామాయిల్ పరిశ్రమను బుధవారం సందర్శించారు. జగిత్యాల ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు విజ్ఞానయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పామాయిల్ సాగు ఆవశ్యకత, సాగు విధానం, సాంకేతిక సలహాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వీరి వెంట ఏఈవో భూమేశ్వర్, లోహియా ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ సమన్వయకర్త రాహుల్, రైతులు పాల్గొన్నారు.

## సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

మేడిపల్లి, అక్టోబర్ 4: మండలకేంద్రంలోని పీఎన్‌ఆర్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించే రెడ్డీ కులస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పీఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని రెడ్డి కులస్తులు, రైతులు అధికసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు, నాయకులు శైలేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, భూంరెడ్డి, లింగారెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, ఎస్ఎన్ రెడ్డి, క్యాతం దశరథ్‌రెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పల్లెల అభివృద్ధి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- కోమటి కొండాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



విద్యార్థులతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5: ఉమ్మడి పాలనలో గ్రామాలు అభివృద్ధిలో వెనకబడ్డాయని, ప్రగతి జాడలేక పల్లెలు అల్లాడిపోయాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం కోమటి కొండాపూర్ గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.20లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, మన ఊరు మన బడి కింద రూ.28 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గది, ప్రహరీ, కిచెన్ షెడ్, టాయిలెట్స్‌ను ప్రారంభించి, సరస్వతీ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ కొప్పెల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఎస్ఎంసీ చైర్మన్ రెబ్బాటి సాగర్, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లె ప్రగతితో గ్రామాల ముఖచిత్రమే మారిపోయిందన్నారు. మన ఊరు మన బడి కింద నిధులు వెచ్చించి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధికి తన తనయుడిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరీ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోన్‌కంటి వెంకట్, ఎంపీడీవో ప్రభు, ఎంపీటీసీ జలేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జగన్‌రావు, కంటం రమేశ్, నేమూరి సత్యనారాయణ, సోమ ప్రభాకర్, నేరెళ్ల దేవేందర్, జేడీ సుమన్, రెబ్బాటి రాజేందర్, చిన్నారెడ్డి, భరత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఆనంద్, జీవన్, తుక్కారాం, రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జ్యోతిబా పూలే విగ్రహావిష్కరణ

మెట్‌పల్లి, అక్టోబర్ 4: పట్టణంలోని భారత్ పెట్రోల్ పంప్ సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, ఇబ్రహీంపట్నం ఎంపీపీ భీమేశ్వరీ, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డీఈఈ రాజ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాణవేని సత్యనారాయణ, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు బంగారుకాళ్ల కిశోర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, మొరపు గంగాధర్, లంక గంగాధర్, యామ రాజయ్య, బీఆర్ఎస్, ముదిరాజ్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాయిపల్లి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



తిప్పాయిపల్లి సర్పంచ్ లత-మల్లేశం దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సుంకె, ప్రజాప్రతినిధులు

కొడిమ్యాల, అక్టోబర్ 4: తిప్పాయిపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవానాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ మ్యాకల లత-మల్లేశం ఘన స్వాగతం పలికారు. గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజ నర్సింగరావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సంబురాలు



కోరుట్ల : నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలో కొద్ది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మె బుధవారం సమ్మె విరమించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంపై సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి నినాదాలు చేశారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, యూనియన్ నాయకులు ఉన్నారు.

**అంగన్‌వాడీ టీచర్ల సమ్మె విరమణ**

కథలాపూర్, అక్టోబర్ 4: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు 24 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాముల సునీత బుధవారం తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో కలిసి కథలాపూర్‌లో ఆమె మాట్లాడారు. మంత్రులతో అంగన్‌వాడీ టీచర్ల సంఘం నాయకులు జరిపిన చర్చలు సఫలమయ్యాయన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్డ్‌మెంట్ బెన్‌ఫిట్స్ రూ. 2 లక్షలు, ఆయాకు రూ. లక్ష, పీఆర్‌సీలో వేతనం పెంపునకు ప్రభుత్వం హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, లబ్ధిదారులు

## డబుల్ బెడ్రూం లబ్ధిదారుల సంబురం

### సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 4: జగిత్యాలకు చెందిన డబుల్ బెడ్రూం లబ్ధిదారులు ఆనందంలో మునిగిపోయారు. ఇండ్ల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని 25 వార్డుకు చెందిన లబ్ధిదారులు బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే సంజయ్ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. నిలువనీడలేని వారికి గూడు కల్పించిన ఈ సర్కారుకు అండగా ఉంటామని తేల్చిచెప్పారు. ఎన్నిక ఏదైనా కారు పార్టీకే మద్దతిస్తామని స్పష్టంచేశారు. ఇక్కడ జగిత్యాల మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ అరుముల్ల నర్సమ్మ, కౌన్సిలర్ పంబాల రాము, బీఆర్ఎస్ నేత ఆరుముల్ల పవన్ పాల్గొన్నారు.

## 'మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్రం'

జగిత్యాల, అక్టోబర్ 4: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నదని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. కేంద్ర పాలకుల కండ్లు తెరిపించేందుకే చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్‌ను బుధవారం తహసీల్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనెల 7న జోగులాంబ-గద్వాల జిల్లా ఆలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో పల్లెలు, పట్టణాలను ఏకం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కట్ట భూమేశ్వర్, ఈరెల్లి శంకర్, గుడిసె రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతులు, సురేశ్, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి బోనగిరి కిషన్, కో ఇన్‌చార్జి మీసాల సాయిలు, ఎంఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి అరకిల సతీశ్, ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ధర్మపురి దీకొండ మహేందర్, మండలం ఇన్‌చార్జి రవి, బుగ్గారం మండల ఇన్‌చార్జి చిర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు